ఆహార అలవాట్లను నియంత్రించే న్యూట్రిఎయిడ్

- జర్మనీతో కలిసి ప్రత్యేక యాప్ ఆవిష్కరించిన ఎన్ఐఎన్

న్యూట్రిఎయిడ్ యాప్ ఆవిష్కరణ కార్యక్రమంలో డాక్టర్ హేమలత, ప్రొఫెసర్ మార్కస్ కెక్ తదితరులు

హైదరాబాద్ సిటీబ్యూరో, ఫిబ్రవరి 15 (నమస్తే తెలంగాణ): సరైన పోషకాహారం, ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లను పెంచడమే లక్ష్యంగా జాతీయ పోషకాహార సంస్థ (ఎన్ఐఎన్) ప్రత్యేక మొబైల్ యాప్‌ను అభివృద్ధి చేసింది. జర్మనీకి చెందిన ఆగ్స్‌బర్గ్ వర్సిటీతో కలిసి రూపొందించిన న్యూట్రిఎయిడ్ అనే యాప్‌ను గురువారం ఆవిష్కరించింది. ఎన్ఐఎన్ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ డాక్టర్ హేమలత, ఆగ్స్‌బర్గ్ వర్సిటీ ప్రొఫెసర్ మార్కస్ కెక్ సమక్షంలో యాప్‌ను ఆవిష్కరించారు. కృత్రిమ మేధస్సు ఆధారిత ప్రత్యేక టూల్స్ కలిగిన ఈ యాప్ ద్వారా వినియోగదారుని ఆహారపు అలవాట్లు, తీసుకునే ఆహారంలో ఉండే పోషకాల విలువ, అందులోని కార్బన్ ఫుట్ ప్రింట్ పరిమాణం వంటివన్నీ తెలుసుకోవచ్చు. ఈ సందర్భంగా డాక్టర్ హేమలత మాట్లాడుతూ.. ఆధునిక సాంకేతికత కలిగిన ఈ యాప్ ద్వారా వ్యక్తిగత ఆహారపు అలవాట్లను అంచనా వేయవచ్చని చెప్పారు. తీసుకునే ఆహారం, శరీరానికి అందుతున్న క్యాలరీలు, చేయాల్సిన వ్యాయామం, శారీరక శ్రమను కూడా ఈ యాప్ ద్వారా తెలుసుకునే వీలు ఉందని తెలిపారు. మన ఆహారపు అలవాట్లు పర్యావరణాన్ని ఎలా ప్రభావితం చేస్తాయనే అంశాన్ని కూడా తెలుసుకునేలా ఈ యాప్‌ను రూపొందించారని అన్నారు. సెంటర్ ఫర్ క్లైమెట్ రెసిలియన్స్ చైర్మన్ ప్రొఫెసర్ మార్కస్ కెక్ మాట్లాడుతూ ఆహారపు అలవాట్లు, పోషకాహారంపై అవగాహన పెంచడంలో ఈ యాప్ ఎంతగానో సహకరిస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఎన్ఐఎన్ సైంటిస్ట్ డాక్టర్ సుబ్బారావు, ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ లీనా హెన్స్, వినీత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఐఎంజీ భరత్‌కు భూములపై వాదనలు

హైదరాబాద్, ఫిబ్రవరి 15 (నమస్తే తెలంగాణ): ఒక కంపెనీకి జరిగిన భూకేటాయింపుల రద్దుకు ప్రభుత్వం ఏకంగా ఒక చట్టం తేవడం అన్యాయమని ఐఎంజీ భరత్ అకాడమీ ప్రైవేట్ లిమిటెడ్ హైకోర్టులో వాదించింది. ఉమ్మడి రాష్ట్రంలో క్రీడల అభివృద్ధి కోసం 2003లో అప్పటి చంద్రబాబునాయుడు ప్రభుత్వం తమతో చేసుకున్న ఒప్పందాన్ని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సర్కార్ రద్దు చేయడాన్ని సవాల్ చేసింది. హైదరాబాద్‌లో అత్యంత ఖరీదైన భూములను, స్టేడియాలను నామమాత్రపు ధరకు ఒకే సంస్థకు అప్పగించడంపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశించాలని కోరుతూ పలు ప్రజాహిత వ్యాజ్యాలు దాఖలయ్యాయి. వీటిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జే అనిల్‌కుమార్‌తో కూడిన ధర్మాసనం గురువారం విచారణ జరిపింది. శుక్రవారం కూడా వాదనలు కొనసాగనున్నాయి.

'రాజధాని ఫైల్స్' సినిమా ప్రదర్శనకు బ్రేక్

హైదరాబాద్, ఫిబ్రవరి 15 (నమస్తే తెలంగాణ): రాజధాని ఫైల్స్ సినిమాపై ఏపీ హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. శుక్రవారం వరకు సినిమా ప్రదర్శనను నిలిపివేయాలని ఆదేశాలు ఇచ్చింది. సినిమాకు సంబంధించి పూర్తి రికార్డులను తమకు అందించాలని స్పష్టం చేసింది. రాజధాని ఫైల్స్ సినిమా ఏపీ సీఎం వైఎస్ జగన్ ప్రతిష్ఠను దిగజార్చేలా ఉన్నదని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. మాజీ మంత్రి కొడాలి నాని సహా మరికొన్ని పాత్రలను అనుచితంగా చిత్రీకరించారంటూ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ సినిమా విడుదలను ఆపేలా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని హైకోర్టును కోరారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు శుక్రవారం వరకు సినిమా ప్రదర్శనను నిలిపివేయాలని ఆదేశించింది. ఆంధ్రప్రదేశ్ రాజధాని నేపథ్యంలో రాజధాని ఫైల్స్ చిత్రాన్ని భానుప్రకాశ్ తెరకెక్కించగా, కంఠంనేని రవిశంకర్ నిర్మించారు. ఈ చిత్రంలో వినోద్‌కుమార్, వాణీ విశ్వనాథ్ నటించారు.

'ఊరు పేరు భైరవ కోన' సినిమా నిలిపివేతకు నో!

హైదరాబాద్, ఫిబ్రవరి 15 (నమస్తే తెలంగాణ) : సందీప్‌కిషన్ నటించిన 'ఊరిపేరు భైరవకోన' సినిమాపై పిటిషన్ పెండింగ్‌లో ఉండగానే చిత్రప్రదర్శనకు సెన్సార్ బోర్డు అనుమతి ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో అత్యవసర పిటిషన్ దాఖలైంది. విశాఖకు చెందిన గాయత్రి ఫిలిమ్స్ దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై గురువారం న్యాయమూర్తి జస్టిస్ ఎస్ నంద విచారణ జరిపారు. సినిమా ప్రదర్శనను నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలన్న పిటిషనర్ వినతిని తోసిపుచ్చారు. ప్రతివాదులకు నోటీసులు జారీ చేస్తూ.. తదుపరి విచారణను ఈ నెల 20కి వాయిదా వేశారు.

జెర్రి విషంలో ఔషధ గుణం!

- సీసీఎంబీ పరిశోధకుల వెల్లడి

హైదరాబాద్ సిటీబ్యూరో, ఫిబ్రవరి 15 (నమస్తే తెలంగాణ): వందకు పైగా కాళ్లు, చూడగానే ఒళ్లు గగుర్పాటు కలిగించే విధంగా ఉండే కీటకం జెర్రి విషంలో ఔషధ గుణాలు ఉంటాయని సీసీఎంబీ పరిశోధకులు పేర్కొన్నారు. వర్షాకాలం, తడి నేలల్లో ఎక్కువగా కనిపించే ఈ విషపురుగులో పలు వ్యాధులను నయం చేసే గుణం ఉన్నట్టు తమ అధ్యయనంలో వెల్లడైందని తెలిపారు. జెర్రి తన సంతానాన్ని రక్షించుకొనేందుకే విషాన్ని ప్రయోగిస్తుందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా 3,200కుపైగా శతపాది (జెర్రి) జాతులకు చెందిన జీవులు ఉన్నాయని, వీటిలో న్యూరోటాక్సిక్, సైటో టాక్సిక్ ప్రొటీన్లు, పెప్టైడ్‌ల కాక్‌టెయిల్ ఉంటుందని పరిశోధకులు తెలిపారు. జెర్రీ కాటుతో మనుషుల్లో చలి జ్వరం, బలహీనత, వాపు, చర్మ సమస్యలు, ఎలర్జీ, రక్తస్రావం, తీవ్రమైన నొప్పి వంటి రుగ్మతలు వస్తాయని, అయితే మరణాలు అరుదుగా సంభవిస్తాయని పేర్కొన్నారు. అదే సమయంలో ఆ విషంలో కణతులు, దగ్గు, గజ్జి, గుండె సంబంధిత వ్యాధులను కట్టడి చేసేందుకు అవసరమైన రసాయనిక మిశ్రమాలు ఉన్నాయని తెలిపారు. ఇందుకు శాస్త్రీయ, చారిత్రక ఆధారాలు ఉన్నాయని అన్నారు. చరక సంహితలో శతపాది విష గుణాల గురించి రాసి ఉందని, చైనా సంప్రదాయ వైద్యంలోనూ జెర్రి విషాన్ని ఉపయోగిస్తారని తెలిపారు. ఆ ఔషధ గుణాల తీవ్ర ఎంత తెలుసుకొనేందుకు మరింత లోతైన అధ్యయనం చేయాల్సి ఉందని పేర్కొన్నారు.

గవర్నర్ కోటా ఎమ్మెల్సీల కేసులో తీర్పు వాయిదా

హైదరాబాద్, ఫిబ్రవరి 15 (నమస్తే తెలంగాణ): గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా కేసీఆర్ ప్రభుత్వం చేసిన సిఫారసులను గవర్నర్ తిరస్కరించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో వాద ప్రతివాదనలు ముగిశాయి. తీర్పును రిజర్వులో పెడుతున్నట్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జే అనిల్‌కుమార్‌తో కూడిన ధర్మాసనం గురువారం ప్రకటించింది. కేసీఆర్ ప్రభుత్వం సిఫారసు చేసిన దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణల అభ్యర్థిత్వాన్ని తిరస్కరించే అధికారం గవర్నర్‌కు లేదని సీనియర్ న్యాయవాది మయూర్‌రెడ్డి వాదించారు. మంత్రివర్గం తన నిర్ణయాలకు తానే జవాబుదారీగా ఉంటుందని చెప్పారు. రాజ్యాంగ పరిధులకు లోబడే గవర్నర్ విధులు నిర్వహించాలని, వ్యక్తిగత అభిప్రాయాలతో నిర్ణయాలు తీసుకోరాదని అన్నారు. మంత్రివర్గం సిఫారసులను పునః పరిశీలించాలని ప్రభుత్వానికి పంపవచ్చునని కానీ అలా పంపకుండా.. రాజ్యాంగ విరుద్ధంగా తిరస్కరించారని తప్పుపట్టారు. ఈ చర్యను సాధారణ అంశంగా పరిగణించకూడదని, అరుదైన ప్రత్యేక కేసుగా పరిగణించాలని కోరారు. వారి అభ్యర్థిత్వాలను తిరస్కరించడానికి కారణం వారు రాజకీయాల్లో ఉండటం కాదని చెప్పారు. ఒకవేళ ఇదే నిర్ణయానికి గవర్నర్ కట్టుబడి ఉంటే తాజాగా ప్రస్తుత మంత్రివర్గం సిఫారసు చేసిన ప్రొఫెసర్ కోదండరాం కూడా రాజకీయ నాయకుడేనని తెలిపారు. వాదనలు పూర్తి కావడంతో తీర్పును వాయిదా వేస్తున్నట్టు హైకోర్టు పేర్కొంది.

అనుకూలంగా తీర్పు ఇప్పిస్తానని 7 కోట్లు వసూలు

హైకోర్టు సీనియర్ లాయర్ వేదుల వెంకటరమణ, మలక్‌పేట శాసన సభ్యుడు బలాలపై కేసు నమోదు

హైదరాబాద్ సిటీబ్యూరో, ఫిబ్రవరి 15 (నమస్తే తెలంగాణ): న్యాయమూర్తులను మేనేజ్ చేసి తీర్పు మార్పిస్తా.. సివిల్ సివిల్ కేసును గెలిపిస్తానని రూ.7 కోట్లు తీసుకొని తమను హైకోర్టు సీనియర్ లాయర్ వేదుల వెంకటరమణ మోసం చేశారని, ఆయనకు మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అండగా ఉండి బెదిరిస్తున్నాడని వచ్చిన ఫిర్యాదుపై సీసీఎస్‌లో కేసు నమోదైంది. ఈ మేరకు గత నెలలో ఐఎస్ సదన్ పోలీస్‌స్టేషన్‌లో వేదుల వెంకటరమణ, ఎమ్మెల్యే బలాలపై నమోదైన ఈ కేసు తాజాగా సీసీఎస్‌కు బదిలీ అయింది. సీసీఎస్ పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. కుత్బుల్లాపూర్‌కు చెందిన డాక్టర్ చింతల యాదగిరి 1982లో తమ కమ్యూనిటీ అసోసియేషన్ తరపున మేడ్చల్ జిల్లాలోని బొరంపేట్ గ్రామంలో పొలం కొనుగోలు చేశారు. ఆ పొలాలపై 2005లో వివాదాలు మొదలుకావడంతో, తమ ప్రత్యర్థులపై కేసు వేశారు. తమ కమ్యూనిటీ పెద్దల సూచనలతో సైదాబాద్‌కు చెందిన హైకోర్టు లాయర్ వేదుల వెంకరమణను నియమించుకున్నారు. మొదట రూ.30 లక్షలు ఫీజు రూపంలో న్యాయవాది వసూలు చేసి, కోర్టు కేసు సరిగ్గా హాజరు కాకుండా కాలయాపన చేస్తూ కేసు తప్పక మనమే గెలుస్తున్నామంటూ చెప్తూ వచ్చారు. దీనిపై తన కమ్యూనిటీకి చెందిన 10 మంది సభ్యులు అసలు ఈ కేసు గెలుస్తామా? మరో అడ్వకేట్‌ను మాట్లాడుకోవాలా? అనే విషయంపై చర్చించుకున్నారు. 'హైకోర్టులో మనకు అనుకూలంగా జడ్జిమెంట్ తెచ్చే బాధ్యత నాది. గతంలోనూ అలాగే చేశాం, మన కేసు వచ్చే బెంచ్ జడ్జీలను మేనేజ్ చేసి మనకు అనుకూలంగా తీర్పు తెచ్చుకుందాం' అంటూ నమ్మించారు. ఇందుకు రూ.10 కోట్లు కావాలని డిమాండ్ చేశారు. దీనిపై బాధితుడి తరపున వారు చర్చించుకొని చివరకు రూ.7 కోట్లకు ఒప్పందం చేసుకున్నారు. రెండు దఫాలుగా ఆ సొమ్మును నగదు రూపంలోనే న్యాయవాదికి బాధితులు అందజేశారు. ఈ కేసు తీర్పు తమకు వ్యతిరేకంగా రావడంతో బాధితులు న్యాయవాదిని నిలదీశారు. కేసు వాదించడంలో చురుకుగా వ్యవహరించకుండా, తమ ప్రత్యర్థులతోనే న్యాయవాది చేతులు కలిపి భారీగా డబ్బు వసూలు చేశావని, అందుకే తమకు వ్యతిరేకంగా తీర్పు వచ్చిందని, తాము ఇచ్చిన రూ.7 కోట్లుకు రెట్టింపు రూ.14 కోట్లు తిరిగి ఇవ్వాలంటూ బాధితులు న్యాయవాదిని నిలదీశారు. తాను తీసుకున్న రూ.7 కోట్లు తిరిగి ఇస్తానంటూ ఒప్పుకొని అందులో కోటి రూపాయాలు తిరిగి ఇచ్చాడు. మిగతా ఇవ్వాలంటే మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాలతో బెదిరింపులు చేస్తున్నాడని, జయకుమార్ అనే వ్యక్తి పాతబస్తీకి చెందిన ఎంఐఎం గుండాలతో బెదిరిస్తూ తమను వెంబడిస్తూ భయాందోళనకు గురిచేస్తున్నారని, తమను కులం పేరుతో దూషిస్తున్నారంటూ ఫిర్యాదు చేయడంతో వేదుల వెంకటరమణ, అమ్మద్ బలాల, జయకుమార్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సింహంతో సెల్ఫీ దిగబోయి యువకుడి బలి

హైదరాబాద్, ఫిబ్రవరి 15 (నమస్తే తెలంగాణ): ఓ సందర్శకుడు సెల్ఫీ మోజులో జూపార్కులోని సింహం ఎన్‌క్లోజర్‌లోకి వెళ్లి దాని పంజాకు బలయ్యాడు. ఆంధ్రప్రదేశ్‌లో తిరుపతి నగర శివారులోని ఎస్వీ జూపార్క్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. మద్యం మత్తులో ఉన్న సందర్శకుడు సింహంతో సెల్ఫీ దిగేందుకు ఎన్‌క్లోజర్‌లోకి వెళ్లాడు. సింహం గర్జించడంతో భయపడి ఓ చెట్టు ఎక్కాడు. కొమ్మ విరిగిపడటంతో సింహం పంజా విసిరింది. అతని మెడపై దాడి చేసి నోటితో కొరికింది. తీవ్రగాయాలపాలైన అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు రాజస్థాన్‌కు చెందిన ప్రహ్లాద్ గుర్జార్ (38)గా అధికారులు గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎన్‌క్లోజర్‌లోకి వెళ్లడంతో సింహం దాడి చేసినట్టు జూపార్కు సిబ్బంది తెలిపారు. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది అందరినీ బయటకు పంపించారు. జూలోనికి సందర్శకులను సైతం అనుమతిని నిరాకరించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

గోదాముల్లో 'నమూనాల' నిల్వ

- సీజ్ చేసిన డీసీఏ అధికారులు

హైదరాబాద్, ఫిబ్రవరి 15 (నమస్తే తెలంగాణ): గోదాముల్లో భారీ ఎత్తున నిల్వ చేసిన ఫిజీషియన్ శాంపిళ్లను డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డీసీఏ) అధికారులు సీజ్ చేశారు. హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్‌లోని పీఅండ్‌టీ కాలనీలో అక్రమంగా ఔషధాలు నిల్వ చేసినట్టు డీసీఏ టోల్ ఫ్రీ నంబర్ 1800 599 6969కు ఓ వ్యక్తి సమాచారమిచ్చారు. అధికారులు తనిఖీ చేసి 52 రకాల 'ఫిజీషియన్ శాంపిల్' మందులున్నట్టు గుర్తించారు. ఇందులో యాంటీ బయాటిక్స్, యాంటీ డయాబెటిక్, యాంటీ యాక్లేర్, యాంటీ హెపటైటిస్, యాంటీ ఫంగల్ ఔషధాలు ఉన్నాయని అధికారులు తెలిపారు. వీటి విలువ రూ.60 వేలు ఉంటుందని చెప్పారు. ఈ గోదామును కొడకండ్ల శ్రీనివాస్ అనే వ్యక్తి నిర్వహిస్తున్నట్టు గుర్తించారు. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం గొల్లపల్లిలో బబ్లు హరిప్రసాద్ బిశ్వాస్ అనే ఆర్ఎంపీ తన క్లినిక్‌లో అక్రమంగా నిల్వ చేసిన విలువ రూ.50 వేల విలువైన 50 రకాల మందులను సీజ్ చేసినట్టు చెప్పారు. ఔషధాల అక్రమ నిల్వలు, అనుమానిత మందులపై టోల్ ఫ్రీ నంబర్ ద్వారా ఫిర్యాదు చేయాలని డీసీఏ అధికారులు కోరారు.

ఆర్టీసీ బస్సుల్లో మెట్రో రైలు తరహా సీట్లు

- టీఎస్ఆర్టీసీ కీలక నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 15 (నమస్తే తెలంగాణ): మహాలక్ష్మి పథకం వల్ల బస్సుల్లో ఎదురవుతున్న సమస్యలను అధిగమించేందుకు ఆర్టీసీ కొత్త వ్యూహం పన్నింది. ముఖ్యంగా బస్సు ల్లో కూర్చునేందుకు సీట్ల సమస్య ఎక్కువైంది. దీంతో గ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధి బస్సుల్లో మెట్రో రైలులో మాదిరిగానే సీట్ల మార్పు చేసింది. ఈ మేరకు కొన్ని బస్సులను ప్రయోగాత్మకంగా రంగంలోకి ప్రవేశపెట్టారు. ఈ విధానం విజయవంతమైతే హైదరాబాద్‌లోని అన్ని సిటీ బస్సుల్లో ప్రవేశపెట్టనున్నారు. అయితే, ఈ కొత్త విధానం ఎలాంటి ఫలితాలిస్తుందో చూడాలి.

SALAR JUNG MUSEUM, HYDERABAD

e-Publishing Notice

Tenders are in invited under e-publishing platform for Laying, Fixing and Polishing work of Italian Marble as per architectural drawings at Ground Floor Western Block Auditorium Entrance and Centre Foyer in Salar Jung Museum.
Tenderers can download the tender schedules from procurement site i.e www.eprocure.gov.in/CPPP. Submission of tenders offline at Salar Jung Museum, Hyderabad.

Bid publish date : 16.02.2024, 10.00 AM
Bid Submission closing date : 04.03.2024, 3.00 PM
Bid opening Date : 04.03.2024, 3.30 PM

Further details can be seen at www.eprocure.gov.in/cppp.
- Tender ID No.2024_SJM_746012

Sd/-
DIRECTOR

బాలల హక్కుల కమిషన్ కేసులో ప్రభుత్వానికి నోటీసులు

హైదరాబాద్, ఫిబ్రవరి 15 (నమస్తే తెలంగాణ): బాలల హక్కుల కమిషన్ చైర్మన్, సభ్యుల నియామకాలకు విధించిన నిబంధనలను సవాల్ చేసిన కేసులో కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీచేసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, మహిళా శిశు సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి, కమిషన్లకు నోటీసులు పంపింది. కమిషన్ చైర్మన్, సభ్యుల పదవులకు కనీసం పదేండ్ల అనుభవం ఉండాలన్న నిబంధన 3(1)ను సవాల్ చేస్తూ కే అఖిల్, శ్రీగురుతేజ దాఖలు చేసిన వ్యాజ్యాన్ని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే అనిల్‌కుమార్‌తో కూడిన ధర్మాసనం గురువారం విచారించింది.

సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 6.15,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 6.00PM
అంజిలి - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15
కుమార్ - కాచిగూడ 11.30,2.30,6.15,9.30

ఎఎఎ - అమీర్‌పేట్ 1.20,7.15,10.20	డి.ఎస్.ఎల్. - ఉప్పల్ 7.20,10.50
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 2.50,8.15PM	సంత్రామాల్ - అత్తాపూర్ 7.20,10.45
ఎఎంబి - గచ్చిబౌలి 1.05,7.25,10.30	మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 7.20PM
ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.25PM	మీరజ్ సినిమాస్ - ఐడిఏఎల్ 7.20PM
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 12.50,7.30PM	లక్ష్మీనరసింహా - మియాపూర్ 7.30PM
ఎం.పి.మాల్ - కాచిగూడ 3.10PM	ఎఎంఆర్ - మౌలాలి 1.15,7.45
సత్వ నెక్లిస్ మాల్ - కవాడిగూడ 4.25PM	ప్లాటినమ్ - అమీర్‌పేట్ 12.00,6.30PM
అశోక ఎ/సి - వై.జంక్షన్ 6.30PM	పిసీ స్క్వేర్ - ఉప్పల్ 4.30,7.40
ఆర్.కె - బంజారాహిల్స్ 7.30PM	టివోలి - సికింద్రాబాద్ 1.45,7.45
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 7.35PM	విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 1.20,4.25,7.30,10.40
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 5.00,7.30PM	లక్ష్మీకళ - మూసాపేట్ 11.20,2.40,6.20,9.35
నెక్లస్ మాల్ - కూకట్‌పల్లి 1.05,7.40,11.00	సినీప్లానెట్ - కొంపల్లి 1.40,7.30PM
గలేరియా - పంజాగుట్ట 7.20PM	ఎంక్యూబ్ - అత్తాపూర్ 7.35,10.40PM
పివిఆర్ - ఎర్రమంజిల్ 7.35PM	ఏషియన్‌రాథిక - కాప్రా 7.25PM
పివిఆర్ - మూసారంబాగ్ 5.00,7.30PM	జెపి - చందానగర్ 1.10,4.15,7.20,10.25
ప్రెస్టిన్ ప్రైమ్ - గచ్చిబౌలి 7.00PM	పిసీమార్ట్ - ఆర్.సి.పురం 1.10,4.15,7.20,10.30
ఐకాన్ - హైటెక్ సిటీ 7.20PM	ప్రైమాల్ - సనత్‌నగర్ 4.45PM
ATRIUM మాల్ -గచ్చిబౌలి 1.15PM	ఎం.జె.ఆర్ - నారపల్లి 7.35,10.40
ఎస్2 ఎ/సి - మల్లాపూర్ 6.40PM	ప్లాటినమ్ - గచ్చిబౌలి 1.30,7.00
లులు మాల్ - కూకట్‌పల్లి 7.55,11.00	జిపిఆర్ - కూకట్‌పల్లి 4.15,7.25
CCPL - మల్కాజ్‌గిరి 1.30,10.40	

MYTHRI MOVIE DISTRIBUTORS LLP



సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

తారకరామ ఎ/సి - కాచిగూడ 2.15,9.00 | అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.15,9.15PM	SVC శ్రీలక్ష్మీ - కర్మన్‌ఘాట్ 11.30,6.30PM
ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 1.05,4.15,7.20,10.35	PVR ఐకాన్ ఎ/సి - హైటెక్ సిటీ 12.40,7.35,11.00PM
ఎఎఎ సినిమాస్ - అమీర్‌పేట్ 1.35,7.40,10.30PM	PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 12.45,7.35,10.55PM
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.30,2.20,5.05,8.00,10.45	PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్ 12.10,3.30,6.50PM
ఐనాక్స్ - బంజారాహిల్స్ 12.00,7.00,10.20PM	లులు మాల్ ఎ/సి- కూకట్‌పల్లి 12.00,4.20,10.55PM
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 12.20,3.40,7.00,10.20	సంత్రామాల్ - అత్తాపూర్ 10.30,1.30,4.50,10.30
ఎం.పి.మాల్ - కాచిగూడ 3.30,10.20PM	డి.ఎస్.ఎల్ ఎ/సి - ఉప్పల్ 10.30,1.30,8.00,11.15
సత్వ వెక్లిస్ - కవాడిగూడ 12.00,6.40,10.00PM	CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి 12.30,4.20,7.35PM
అశోక ఎ/సి - వై.జంక్షన్ 11.10,6.40,10.00PM	సుధ ఎ/సి - శాలిబండ 12.00,1.25,11.20PM
ఆర్.కె - బంజారాహిల్స్ 1.10,7.40PM	మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 1.30,7.30,10.20PM
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.15,7.35,10.55PM	మీరజ్ సినిమాస్ - చందానగర్ 10.10,1.20,7.30,10.20
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.35,7.35,10.55PM	మీరజ్ సినిమాస్ - ఐడిఏఎల్ 10.10,1.30,7.30,10.20
ఫోరంమాల్ - కూకట్‌పల్లి 10.20,1.40,5.00,7.40,11.00	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 3.30,10.00PM
గలేరియా - పంజాగుట్ట 1.40,7.30,10.55PM	లక్ష్మీనరసింహా - మియాపూర్ 1.10,7.40PM
పివిఆర్ ఎ/సి - ఎర్రమంజిల్ 1.40,4.25,11.00PM	లక్ష్మీకళ - మూసాపేట్ 11.20,2.45,6.20,9.40
పివిఆర్ - మూసారంబాగ్ 1.35,7.35,11.00PM	ప్లాటినమ్ - అమీర్‌పేట్ 1.15,3.15,7.15,9.45
ప్రెస్టిన్ ప్రైమ్ - గచ్చిబౌలి 1.00,4.20,7.40PM	ప్రైమాల్ - సనత్‌నగర్ 10.10,1.00,4.00,7.00,10.30
వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.15,6.15PM	తాక్కూరి 70 ఎ/సి - ఇ.సి.వి.ఎల్ 11.15,2.15,6.15,9.15
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15	శ్రీసాయిపూజ ఎ/సి - సూరారం 11.00,2.00,6.00,9.00
జ్యోతి 70 ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15	సుష్మ ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మీ కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30	రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.15,2.30,6.15,9.45	
ఎఎంఆర్ - మౌలాలి 9.00,10.00,12.15,3.30, 4.30,6.45,10.00,11.00	
ఎంక్యూబ్ - అత్తాపూర్ 1.40,4.20,10.40PM	
పిసీ స్క్వేర్ - ఉప్పల్ 1.25,7.35,10.40PM	
పిసీమార్ట్ - ఆర్.సి.పురం 10.15,1.20,4.25,7.30,10.35	
ఎం.జె.ఆర్ - నారపల్లి 1.20,4.25,7.30,10.35	
జిపిఆర్ - కూకట్‌పల్లి 1.15,7.45PM	
ఏషియన్‌రాథిక - కాప్రా 1.30,7.40,10.45PM	
పిసీప్లానెట్ - కొంపల్లి 10.30,7.35,10.40PM	
విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 1.40,7.30PM	
టివోలి - సికింద్రాబాద్ 11.10,4.40,7.40PM	
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.00,9.15PM	
షా కాంప్లెక్స్ ఎ/సి - చింతల్ 11.15,6.15,9.45PM	
ప్లాటినమ్ ఎ/సి - గచ్చిబౌలి 10.30,2.00,8.00,10.30	
జెపి ఎ/సి - చందానగర్ 1.20,5.25,7.30,10.35	
విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00	
ఆరాధన 70 ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00	
స్పర్శ 70 ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00	

GLOBAL CINEMAS LLP

A VI ANAND FANTASY From the Director of ఎవడే సుబ్రహ్మణ్యం నేడే బ్రహ్మాండమైన విడుదల

సుదర్శన్ 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

SVC శ్రీలక్ష్మీ & ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30
SVC సంగీత - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC శివశక్తి -